


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఏప్రిల్ 22, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



**రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూత**

**వాటికన్‌లోని తన నివాసంలో సోమవారం ఉదయం తుదిశ్వాస**

**గత కొంతకాలంగా శ్వాసకోశ, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న పోప్**

**మృతిని అధికారికంగా ధ్రువీకరించిన వాటికన్ వర్గాలు**

**మరణానికి కొన్ని గంటల ముందు ఈస్టర్ సందేశం ఇచ్చిన పోప్**

వాటికన్ సిటీ: ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికి పైగా రోమన్ క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువైన పోప్ ఫ్రాన్సిస్ ఇక లేరు. 88 ఏళ్ల ఫ్రాన్సిస్ అనారోగ్య సమస్యలతో సోమవారం కన్నుమూశారు. "పోప్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కోమాలోకి వెళ్లిపోయారు. అది గుండె వైఫల్యానికి దారి తీసింది" అని వాటికన్ వర్గాలు పేర్కొన్నాయి. "తన జీవితమంతటినీ చర్చి, ప్రభువు సేవకే అంకితం చేసిన రోమ్ బిషప్ ఫ్రాన్సిస్ ఈ ఉదయం 7.35కు తండ్రి సన్నిధి చేరారు' అంటూ వాటికన్ కార్డినల్ కెవిన్ ఫారెల్ అధికారిక ప్రకటన చదివి వినిపించారు. ఆ వెంటనే రోమ్ అంతటా చర్చి టవర్లలో సంతాప సూచకంగా గంటలు మోగాయి. పోప్ పార్థివ దేహాన్ని తొలుత వాటికన్ మత పెద్దలు, అధికారుల సందర్శన నిమిత్తం శాంతా మార్తా చాపెల్‌లో ఉంచుతారు. అనంతరం సాధారణ ప్రజల సందర్శనార్థం సెయింట్ పీటర్స్ చర్చికి తరలిస్తారు. విశ్వాసులు, దేశ విదేశీ ప్రముఖులు ఆయనకు నాలుగు నుంచి ఆరు రోజుల పాటు తుది నివాళులు అర్పిస్తారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహిస్తారు. అందుకు త్వరలో తేదీని ఖరారు చేస్తారు. ఆ తర్వాత 9 రోజుల పాటు వాటికన్‌లో సంతాప దినాలు పాటించాక పోప్ వారసుని ఎన్నిక జరుగుతుంది. దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న పోప్ ఇటీవలే 38 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. నిమోనియాతో 1950ల్లోనే ఆయన కుడి ఊపిరితిత్తిని తొలగించాల్సి వచ్చింది. పోప్ చివరిసారిగా ఈస్టర్ సందర్భంగా ఆదివారం బయటి ప్రపంచానికి కన్పించారు.

### భారతీయులపై పోప్ ప్రేమాభిమానాలు మరవలేనివి: మోదీ

న్యూఢిల్లీ: పోప్ ఫ్రాన్సిస్ అస్తమయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. "ప్రేమాభిమానాలకు, సహానుభూతికి మారుపేరుగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. యువప్రాయం నుంచే ఫ్రాన్సిస్ క్రీస్తు సేవకు అంకితమయ్యారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు. బాధల్లో ఉన్న కోట్లాదిమందిలో ఆశాదీపం వెలిగించారు. ఆజన్మాంతం ఫ్రాన్సిస్ ప్రదర్శించిన ఆధ్యాత్మిక స్థైర్యం అందరికీ ఆదర్శం. ముఖ్యంగా భారతీయుల పట్ల ఎనలేని ప్రేమాభిమానాలు చూపారు. ఆయనతో భేటీ అయిన క్షణాలను ఎన్నటికీ మర్చిపోలేను" అన్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దేశవ్యాప్తంగా పలు చర్చిల ప్రతినిధులు తదితరులు పోప్ అస్తమయం పట్ల సంతాపం తెలిపారు. దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు సంతాపం పాటించనున్నట్టు కేంద్రం ప్రకటించింది.



# కొత్త ప్రపంచాన్ని నిర్మిద్దాం: సీఎం రేవంత్

**తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయని వెల్లడి**

**ఒసాకాలో వరల్డ్ ఎక్స్‌పోలో పాల్గొన్న సీఎం బృందం**

**ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్**

హైదరాబాద్: ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ, ఒసాకా, ప్రపంచం కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 'తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయి. హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి. కలిసి పనిచేద్దాం.. నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం..'అంటూ జపాన్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. జపాన్ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. తెలంగాణలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. 'ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉంది. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందాం. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దాం. మా ప్రభుత్వం స్థిరమైన, సులభతర పారిశ్రామిక విధానాన్ని అనుసరిస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయి..'అని సీఎం చెప్పారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని

(మిగతా 2వ పేజీలో)



# చిన్నారిని ఛిదిమేసిన కారు

మూడేళ్ల బాలుడు మృతి

కన్నీరుమున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు

# ప్రధాని మోదీతో సమావేశమైన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

భారత పర్యటనకు విచ్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు

నేడు అక్షర్ ధామ్ ఆలయ సందర్శనతో జేడీ వాన్స్ పర్యటన ప్రారంభం

అంతర్జాతీయ అనిశ్చితి నేపథ్యంలో మోదీ-వాన్స్ భేటీకి ప్రాధాన్యత



**వార్త మిర్రర్**
తెలుగు దినపత్రిక

**విలేకరులుగా పనిచేయాలనుకుంటున్న వారికి**

**ఇదే మా ఆహ్వానం**

హైదరాబాద్ కేంద్రంగా వెలువడుతున్న
వార్తా మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో
జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలవారిగా
పనిచేయాలని ఆసక్తి ఉన్న
విలేకరులకు ఇదే మా ఆహ్వానం

**గణేష్ సాగర్**
నెట్ వర్క్ ఇంచార్జ్
Cell : 919908710655

# అతిథుల ఉపాధ్యాయుల కోలాహలం మధ్య ఘనంగా చెన్నూరు నరసింగరావు పదవి విరమణ సన్మాన మహోత్సవం

### సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర-మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చౌటుప్పల్ మండలం మల్కాపురం ఆందోల్ మైసమ్మ సమీపంలో (కే ఆర్ సి) ఫంక్షన్ హాల్ లో చెన్నూరు నరసింగరావు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సభా అధ్యక్షులు స్వాగత ఉపన్యాసం చేశారు వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమతో ప్రధానోపాధ్యాయులకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. వారు మాట్లాడుతూ చెన్నూరు నరసింహారావు ఉపాధ్యాయ ప్రస్థానంలో 1985 ప్రారంభమై 2025 లో ఉద్యోగ విరమణ పొందారు 40 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. ఎక్కడ పనిచేసిన వారు అంకితభావంతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారని కొనియాడారు. వారి ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి రిటైర్మెంట్ జీవితము సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

చెన్నూరు నరసింగరావు ఉపాధ్యాయుడిగా 40 ఏళ్లు విద్యయే వృత్తిగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో అభిమానం అని ఇలాంటి వృత్తి లో రాణించడం ఆ ఉపాధ్యాయుడు చేసుకున్న అదృష్టమన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా మా స్వగ్రామం సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థుల, గ్రామస్తుల మన్ననలు పొందారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు వారు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ. విద్యార్థులపై నిరంతరం ప్రత్యేక దృష్టి వహించిన తీరు నిజంగా అభినందనీయం అన్నారు. వారి పనితీరును గుర్తించి అప్పటి ప్రభుత్వం రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డు ఇవ్వడంలో వారి బాధ్యత మరింత పెంచిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను అన్నారు. నరసింగరావు ఏనాడు తన వ్యక్తిగత పనుల కొరకు కలిసేవారు కాదని నిరంతరం పాఠశాల మౌలిక వసతుల కొరకు, పాఠశాల అభివృద్ధి కొరకు ,పాఠశాలకు కావలసిన సౌకర్యాల కొరకే కలిసే వారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సమాజంలో అందరికంటే ఉపాధ్యాయుడికి తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ఉన్నంత విద్యను అభ్యసించేలా ఉండాలని కోరారు. నేటి సమాజంలో విద్యయే పిల్లలకు సరైన ఆస్తి అని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. విద్యతోనే మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు

**- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**

# ప్రధాని మోదీతో సమావేశమైన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

### భారత పర్యటనకు విచ్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు

### నేడు అక్షర్ ధామ్ ఆలయ సందర్శనతో జేడీ వాన్స్ పర్యటన ప్రారంభం

### అంతర్జాతీయ అనిశ్చితి నేపథ్యంలో మోదీ-వాన్స్ భేటీకి ప్రాధాన్యత

నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు విచ్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు నేతల మధ్య ఈ భేటీ ఏకాంతంగా జరిగింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతున్న ప్రస్తుత అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరిం చుకుంది. నేతల భేటీ అనంతరం ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య చర్చలు జరిగాయి. ఇరు దేశాలకు ప్రయోజనం చేకూర్చే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా భారత్, అమె రికా మధ్య చర్చలు ఇప్పటికే కీలక దశకు చేరుకున్నాయి. ఈ సమయంలోనే ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగడం గమనార్హం. భారతీయ వస్తువులపై గతంలో ఉన్న 10 శాతం సుంకానికి అదనంగా మరో 26 శాతం సుంకాన్ని విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రస్తుతం ఈ కొత్త సుంకాలను 90 రోజుల పాటు విరామం ఇచ్చారు. ఈ విరామ కాలాన్ని ఇరు పక్షాలకు లాభదాయ కమైన (విన్-విన్) వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు లభించిన అవకాశంగా ఆర్థిక వేత్తలు పరిగణిస్తున్నారు. ప్రధాని మోదీ, జేడీ వాన్స్‌ల భేటీ అనంతరం ఈ వారంలోనే రంగాల వారీగా వాణిజ్య చర్చలు జరగనున్నాయని న్యూఢిల్లీలోని ఒక అధికారి తెలిపినట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. మే నెలాఖరు నాటికే వాణిజ్య చర్చలను ముగించాలనే కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకునే అవకాశం ఉందని కూడా ఆ నివేదిక పేర్కొంది. త్వరలో ఐఎంఎఫ్ సమావేశం కోసం వాషింగ్టన్ వెళ్లనున్న భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అక్కడ అమెరికా ఉన్నతాధికారులతో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా ఉన్నత స్థాయి చర్చలు జరిపే అవకాశం ఉంది.



# హైకోర్టు ఆదేశాల ధిక్కరణ: హైదరాబాద్ అధికారిపై సుప్రీం తీవ్ర ఆగ్రహం

### హైదరాబాద్ మురికివాడల కూల్చివేతపై హైకోర్టు స్టే ఉల్లంఘన.. అధికారిపై జస్టిస్ గవాయ్ ఘాటు వ్యాఖ్యలు

### కోర్టు ధిక్కరణ కేసులో జైలులో ఉన్న అధికారికి ఉపశమనం ఇచ్చేందుకు నిరాకరణ.. అధికారి హోదా మారినా వైఖరి మారలేదని సుప్రీం అసహనం

హైకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించిన హైదరాబాద్‌కు చెందిన ఓ అధికారిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లోని మురికివాడలను కూల్చివేయవద్దని 2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సదరు అధికారి ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఈ ఘటనకు సంబంధించి కోర్టు ధిక్కరణ కేసులో జైలులో ఉన్న సదరు అధికారి, తనకు ఉపశమనం కల్పించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ తీవ్ర స్వరంతో స్పందించారు. "కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడానికి ఏకంగా 80 మంది పోలీసులను తీసుకువెళతారా? మీరు ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను ధిక్కరించారా?" అని అధికారిని ఉద్దేశించి ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులు అమల్లో ఉండగా మురికివాడలను ఎలా కూల్చివేశారని నిలదీసింది. "హైకోర్టు గౌరవాన్ని ఎవరైనా కించపరిస్తే... అలాంటి వారిని తక్షణమే అరెస్టు చేస్తాం. ఆయన హైకోర్టు కంటే గొప్పవారని భావిస్తున్నారా? చట్టాన్ని గౌరవించని వారికి ఎలాంటి రాయితీ ఉండదు" అని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు. అధికారి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కుటుంబ బాధ్యతలు ఉన్నాయని, 48 గంటలకు మించి జైలులో ఉంటే ఉద్యోగం కోల్పోతారని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం మరింత ఘాటుగా స్పందించింది. "మరి ఆయన కూల్చివేసిన ఇళ్లలోని పిల్లల గురించి ఆలోచించారా? ఆ పిల్లల సంగతేంటి? 2013 నాటి హైకోర్టు ఆదేశాలను ధిక్కరించేంత ధైర్యం ఆయనకు ఎక్కడిది?" అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రస్తుతం సదరు అధికారి రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ డైరెక్టర్‌గా ఉన్నారని న్యాయవాది ప్రస్తావించగా, "అంటే ఇప్పుడు వీఐపీలకు స్వాగతం పలకడం, మురికివాడలను కూల్చివేసి రోడ్లు క్లియర్ చేయడం ఆయన పనా? ఆయన జైలులోనే ఉండి ప్రభుత్వ ఆతిథ్యం స్వీకరించాలి. లేదంటే ఆయన కూల్చివేసిన ఇళ్ల యజమానులకు భారీగా నష్టపరిహారం చెల్లించాలని మేం ఆదేశించగలం, లేదా ఆయన్ను మళ్లీ తహసీల్దార్‌గా డిమోట్ చేయగలం" అని జస్టిస్ గవాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ ఘాటు వ్యాఖ్యల అనంతరం, అధికారి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.





# వివిఆర్ ఫౌండేషన్ సేవలు వెల్లకట్టలేనివి..

### పుట్టినరోజు సందర్బంగా ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదానం

### ప్రజలకు సేవలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రాములు

చింతపల్లి(వార్త మిర్రర్): మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఊజ్జిని హనిష్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా, తన స్నేహితుడు అయిన ప్రముఖ వ్యాపార వేత్త, వరికుప్పల వెంకట్రాములు తన సొంత ఖర్చులతో, మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్దులకు పండ్ల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్రాములు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, వృద్ధులకు వికలాంగులకు అన్నదానం చెయ్యడం ద్వారా ఆత్మ సంతృప్తి పొందుతారని, మన పుట్టినరోజు రోజున అయినా వారు కడుపారా భోజనం చేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించడం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమాలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు.. ఇలాంటి సేవా కార్యక్రమాలు వెంకట్రాములు గతంలో ఎన్నో చేశారని, ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమ చాలా గొప్పదని మండల ప్రజలు ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, రాజశేఖర్, శివ, రమేష్, మున్నా, శివ, రాహుల్, జానీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# 'వారివల్ల జర్నలిజం వ్యవస్థకే చెడ్డ పేరు'

రాజన్న సిరిసిల్ల జిల్లా: బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ చానళ్ల వల్ల మొత్తం జర్నలిజం వ్యవస్థకే చెడ్డపేరు వస్తోందన్నారు. ఈరోజు(సోమవారం) వేములవాడలో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడారు. ' సమాజ మార్పుకు కృషి చేసే యూట్యూబ్ చానళ్లను ప్రోత్సహించి, బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. త్వరలో ఈ విషయంపై సీఎంకు లేఖ రాస్తా. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దుర్భరం. కాంగ్రెస్ పాలనో జర్నలిస్టుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లయ్యింది. బీజేపీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకుంటాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా. కరీంనగర్ అభివృద్ధికి మొండి పట్టుదలతో పని చేస్తున్నా. సైనిక్ స్కూల్ ఏర్పాటుకు యత్నిస్తున్నా' అని బండి సంజయ్ తెలిపారు.

# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెట్టుబడులకు సీఎం రేవంత్ పిలుపు

ఉత్పత్తి కేంద్రంగా మార్చుకోండి" అంటూ జపాన్ కంపెనీలను సీఎం సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ, జపాన్ మధ్య చారిత్రక స్నేహ బంధాన్ని బలమైన భాగస్వామ్యంగా మార్చుకుందామని, నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తుకు బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మిస్తున్నామని, ఇది పర్యావరణ హితం, ఇంధన సామర్థ్యం, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీకి కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా 55 కిలోమీటర్ల మేర అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి టోక్యో, ఒసాకా నగరాల అనుభవాలు స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే తనదైన ముద్ర వేసిందని, ఇప్పుడు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని ఏర్పాటు చేశామని, ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను పెంచుతుందని అన్నారు.

# ఇప్పటికే అలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నాం.. ఇప్పుడు ఆదేశాలు ఇవ్వాలా?

న్యూఢిల్లీ: న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి సహా పలువురు బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. ప్రస్తుతం తాము కార్య నిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామంటూ సోమవారం వ్యాఖ్యానించింది. ముర్షిదాబాద్ అల్లర్ల కేసు నేపథ్యంతో.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ విష్ణు శంకర్ జైన్ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో జస్టిస్ గవాయ్ పిటిషన్‌ను పరిశీలిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మేం ఇప్పటికే కార్య నిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. ఇలాంటి తరుణంలో.. బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని, సైన్యాన్ని మోహరింపజేయాలని మాండమస్ రిట్ ప్రకారం రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా?" అని పిటిషనర్ లాయర్‌ను ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పిటిషనర్ కోరిన ఆదేశాలు జారీ చేయడానికి బెంచ్ నిరాకరించింది. ఇదిలా ఉంటే.. రాష్ట్రాలు రూపొందించే బిల్లుల విషయంలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరును సుప్రీం కోర్టు తప్పుబడుతూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో గవర్నర్, రాష్ట్రపతికి సైతం కాలపరిమితి విధించింది. ఈ వ్యవహారంలో రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక అధికారాలు పని చేయబోవని.. ఒకవేళ ఆ కాలపరిమితిని ఉల్లంఘిస్తే కోర్టులను ఆశ్రయించొచ్చని రాష్ట్రాలకు సూచించింది. అదే సమయంలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లనూ విచారిస్తూ.. స్టే ఆదేశాలు జారీ చేసింది కూడా. అయితే ఈ రెండు పరిణామాలపై బీజేపీ నేతలు కొందరు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సుప్రీం కోర్టుపై చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. ఒకవేళ సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే గనుక.. పార్లమెంట్ భవనాన్ని మూసివేయాలి" అని ఎంపీ వ్యాఖ్యానించారు. మరో బీజేపీ నేత దినేశ్ శర్మ సైతం సుప్రీం కోర్టుపై విమర్శలు గుప్పించారు. ఆఖరికి ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ కూడా సుప్రీం కోర్టు తీర్పును తప్పుబట్టారు. 'రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. అది ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని ప్రయోగించడమే అవుతుంది. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని అన్నారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారంపై స్పందిస్తూ దన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేశారు.



# చిన్నారిని ఛిదిమేసిన కారు

### మూడేళ్ల బాలుడు మృతి

### కన్నీరుమున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు

గోదావరిఖని(రామగుండం): రెండోకాన్పు కోసం తల్లిగారింటికి వచ్చింది.. పండంటి పాపకు జన్మనిచ్చింది. అంతా సంతోషంగా ఉన్న సమయంలో ఆమె మొదటి సంతానం మూడేళ్ల బాలున్ని కారు రూపంలో మృత్యువు బలితీసుకుంది. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్సై భూమేశ్ కథనం ప్రకారం.. స్థానిక గంగానగర్‌లో శివరాజ్‌కుమార్(3) ఆదివారం కారు ఢీకొని మృతిచెందాడు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన పులిపాక రమేశ్ కొండగట్టు జేఎన్‌టీయూలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతడికి గంగానగర్‌కు చెందిన సంధ్యతో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల శివరాజ్‌కుమార్ ఉండగా, సంధ్య రెండో కాన్పుకోసం తల్లిగారింటికి గంగానగర్ వచ్చింది. పాప జన్మించి మూడు నెలలు అయ్యింది. ఆదివారం కుటుంబ సభ్యులతో శివరాజ్‌కుమార్ ఆడుకుంటూ అనుకోకుండా ఒక్కసారిగా రోడ్ పైకి రాగా, మంచిర్యాల్ నుంచి గంగానగర్‌కు వెళ్తున్న కార్ ఢీకొట్టింది. ఈప్రమాదంలో శివరాజ్‌కుమార్ మెడపై భాగంలో గాయాలయ్యాయి. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడ నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అప్పటివరకు అందరితో ఆడుకుంటూ క్షణాల్లో మాయమైన కుమారున్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడం అందరినీ కంటతడి పెట్టించింది.




## ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి.

### - జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి.

### ప్రజావాణి ప్రజల నుంచి వినతులను స్వీకరానా...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్‌గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.



## బస్తీ దావఖానాలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆకస్మిక తనిఖీ.

నాచారం, ఏప్రిల్ 21( వార్త మిర్రర్ ) :

నాచారం ఎర్రగుంట సిడిఎస్ భవనంలోని బస్తీ దవఖానాను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆకస్మిక తనిఖీ చేయడమైనది. ఈ సందర్భంగా కార్పొరేటర్ అక్కడే ఉన్న పేషంట్లతో మాట్లాడి బస్తీ దవఖాన సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గత కొద్ది రోజులుగా డాక్టర్లు రావడంలేదని కేవలం స్టాఫ్ నర్స్ మాత్రమే ఉంటుంది అని తెలియడంతో ఇదే విషయమై ఉప్పల్ హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ బోగా గారితో మాట్లాడడం జరిగింది తొందరలోనే డాక్టర్ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, టేకులపల్లి రామచందర్, మంగోల్ శివకుమార్, యాదగిరి, మల్లికార్జున గౌడ్, యూసుఫ్, ఈశ్వర్, శ్రీనివాస్, నరసింహ, భాను, బాలరాజు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## జనరల్ మేనేజర్ బ్రిజేష్ కు పలు సమస్యల పై వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ బీ. బ్రిజేష్ ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సోమవారం హఫీజ్పేట్ లో వాటర్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో కలసి కొండాపూర్ డివిజన్ పరిధిలో గల పలు సమస్యలు పై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా గచ్చిబౌలి వడ్డరబస్తీ (రాజీవ్ నగర్)లో మరొక వాటర్ బూస్టర్ ఏర్పాటు చెయ్యాలని కోరటం జరిగింది. అదేవిదంగా అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, ప్రేమ్ నగర్ బస్తిలలో వాటర్ సప్లై పై పలు రకాల పిర్యాదులు రావటం జరుగుతున్నదని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిందిగా కోరారు. అవసరం అయితే వాటర్ సప్లై పై ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం రూపొందించాలని అధికారులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు . నేటి వేసవి కాలంలో బస్తిలలో, కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మంచి నీటి కొరత రాకుండా, సిబ్బంది ప్రత్యేక సూచనలు, ఆదేశాలు జారీ చెయ్యాలని అన్నారు. అదేవిదంగా మంజూరు అయ్యి పెండింగ్ లో ఉన్న పలు వర్క్స్ యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరతగతిన పనులను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో , జీఎం బ్రిజేష్, డిజీఎం శరత్ కుమార్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేనేజర్ విక్రమ్ రెడ్డి, అభిషేక్ రెడ్డి ఉన్నారు.



## కుటుంబ సర్వే, ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలలో పనిచేసిన బి ఎల్ ఓ లకు పరిహారం చెల్లించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం

మిర్యాలగూడ ఏప్రిల్ 21:-( వార్త మిర్రర్) గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన, కుటుంబ సర్వేను నిర్వహించిన (బిఎల్ఓ)బూత్ లెవెల్ ఆఫీసర్లయిన అంగన్వాడి టీచర్లకు పరిహారం చెల్లించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబుకు సోమవారం సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఎన్నికలు జరిగి నెలలు గడిచిన అధికారులను కోరుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు. అదేవిధంగా కుటుంబ సర్వే నిర్వహిస్తే ఒకొక్కరికి పది వేల రూపాయల చొప్పున ఇస్తామని అధికారులు చెప్పారని ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శి ఐ. సైదమ్మ, నాయకులు శ్రీదేవి, అహ్మదీబెగం, పి.వరలక్ష్మి, ఏం. అరుణ, మంగమ్మ, స్వరాజ్యంలు పాల్గొన్నారు.

# కతాల్ గూడ లో బడి బాట ర్యాలీ.

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండంపల్లి సరోజ.

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.... నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ అన్నారు.సోమవారం నల్గొండ పట్టణంలోని 11వ వార్డు కతాల్ గూడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు వార్డు పెద్దలు కలిసి అర్బన్ కాలనీలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ విశాలమైన ఆట స్థలం, ఆకర్షణీయమైన తరగతి గదులు, ప్రతి తరగతి గదిలో ఫ్యాను,డ్యూయల్ డెస్క్ లు, పచ్చని చెట్లు కలిగిన ఆహ్లాదకరమైన వాతావరణం , ఇంగ్లీష్ మీడియం స్కూల్ కతాల్ గూడెం లో ఉండడం అభినందనీయమని అన్నారు. నవోదయ, గురుకుల ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంద ని,వారానికి మూడుసార్లు రాగి జావా, మూడు కోడిగుడ్లతో పౌష్టికాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం, యూనిఫామ్ ,పుస్తకాలు నోట్ బూక్ లు ప్రభుత్వ పాఠశాలలో అందజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత విద్య అందించే ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మన చెంత నుండగా వేలకు వేల ఫీజులు కట్టి ప్రవేటు పాఠశాలకు పంపవలసిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, మాజీ కౌన్సిలర్లు దండంపల్లి సత్తయ్య ,కంకణాల నాగిరెడ్డి ,పజ్జూరి పరమేష్, సిఐటియు జిల్లా




సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎస్ కె రఫీ, ఉపాధ్యాయులు చంద్ బీ , కె రాణి రాజశేఖర్ , భవాని,మధు అంగన్వాడి టీచర్ రమాదేవి, ఆర్ పి మమత, పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా మారిన సబ్ కలెక్టర్ కార్యాలయం

మిర్యాలగూడ ఏప్రిల్ 21:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ స్థాయికి తగ్గట్టు కలర్ ఫుల్ గా మారింది. రెవిన్యూ డివిజన్ కు గ్రూపు ఒన్ అధికారి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉన్నప్పటికీ కార్యాలయ రూపు రేఖలు పూర్తిగా మారాయి. 1973 నుండి రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు అయిన అనంతరం ప్రస్తుత భవనంలోనే ఒక వైపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఉండగా మరో రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఉండేది. 1980 మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు పక్కా భవన నిర్మాణం అనంతరం భవనమంతా రెవిన్యూ డివిజన్ కార్యాలయం కిందే ఉంది. 50 సంవత్సరాల్లో ఆర్డీఓలుగా పని చేసిన వారిలో ఒకరిద్దరు తప్ప ఆర్డీఓ ఛాంబర్ తప్ప ఏవీ మార్పులు చేర్పులు చేయలేదు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కు ఐఎఎస్ స్థాయి అధికారి సబ్ కలెక్టర్ గా రావడం సమూల మార్పులు జరిగాయి. భవనం రూపు రేఖలు బయటి నుండి కాకుండా లోపల కూడా మారిపోయాయి. సబ్ కలెక్టరేట్ ప్రహరీ గోడలు సందేశాత్మక రంగుల మాయమైన కళారూపాలు దర్శనమిస్తున్నాయి. దేశ, గ్రామీణ సంస్కృతి ఉట్టి పడేలా మోడరన్ వర్లి కళారూపాలను మహారాష్ట్రకు చెందిన కళాకారులు చిత్రీకరించారు. దేశ సమగ్రత, సమైక్యత, మతసామరస్యం చాటే హిందూ ముస్లిం సిక్కు ఈసాయి భాయి భాయి, గ్రామీణ ప్రాంతాలలో పంట నుండి వంట వరకు గ్రామీణుల జీవన విధానం ఇలా అనేక కళారూపాలు దర్శనమిస్తున్నాయి. భవనం విషయానికొస్తే వాస్తు పరంగా సబ్ కలెక్టర్ ఛాంబర్ ఏర్పాటు ఆ ఛాంబర్కే కాకుండా కార్యాలయంలోని అన్ని విభాగాల్లో ఎయిర్ కండిషనర్ల ఏర్పాటు చేశారు. రాత్రి వేళ విద్యుత్ పాల బుగ్గల మధ్య కార్యాలయం దేదీప్యమానంగా వెలిగి పోతుంది. ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో నిర్వహించడం,




గురువారం కాకుండా సీనియర్ సిటిజన్ల బాధలు విని పరిష్కరించడం జరుగుతుంది. ప్రజలు మిర్యాలగూడ డివిజన్ జిల్లా కావాలని కోరుకోగా అదేవిధంగా ఉప జిల్లా స్థాయి ప్రభుత్వం ఇవ్వకున్న ఆ స్థాయిలో ఉండటం గమనార్హం. జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు పోకుండా మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ స్థాయిలో పరిష్కరింప బడుతుండటంతో కొంత వరకు మేలు జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

# మే డే పోస్టర్లు ఆవిష్కరించిన ఎఐటియుసి

మిర్యాలగూడ , ఏప్రిల్ 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ సాగర్ రోడ్ లో గల లైట్ మోటార్స్ వెహికల్ కార్మికులతో కలిసి మే డే వాల్ పోస్టర్లు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగనాయక్ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న లైట్ మోటార్స్ వెహికల్ కోశాధికారి వెంకన్న? వర్కింగ్ ప్రెసిడెంట్ గోప జానయ్య? చోటు? ఉపాధ్యక్షులు షఫీ? శ్రీనివాసరాజు సురేష్? ఎర్రబోయిన శీను? హాజీ, రఫీ పోస్టర్ని విడుదల చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో మే డే ని ఘనంగా నిర్వహించాల న్నారు 139వ మే డే ను అమరవీరుల స్ఫూర్తితో జరుపుకునే వారికి ఘన నివాళులర్పించాలని వారన్నారు. కార్మికుల హక్కులు కాపాడాలంటే పాలనను అంతం చేయాలి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రాథమిక హక్కులను కాపాడుకుందామని వారన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ గ్రాటూవిటీ బోనస్ పెన్షన్ చట్టాలను అమలు చేయాలని కోరారు. హమాలీ ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని 30 వేల సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని




ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి, బ్యాంకులను విలీనం చేయాలని గ్రామపంచాయతీ లలో మల్టీ పర్పస్ వర్కర్స్ వేతనాలు సవరించి జడ్పీ నిధుల నుండి నేరుగా 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని కోరారు. కార్మికులందరూ ఒక తాటి పైకి పై కొచ్చి డిమాండ్స్ ని ప్రజా పోరాటాలూ చేసి సాధించుకోవాలని వారన్నారు

# ఎమ్మెల్యే ప్లెక్సీ చింపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ప్రెస్ మీట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కొమురం భీమ్ చౌరస్తాలో మహేందర్ బాబు ఏర్పాటు చేసిన ప్లెక్సీని గుర్తుతెలియని దుండగుల చింపడం అనాగరిక చర్య అని పేర్కొకుంటు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అబిమానులు సోమవారం రోజున పొలిస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పెక్టర్ సుధీర్ రావు కు పిర్యాదు చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సందర్భంగా కొండపల్లి రవిందర్ రావు మాట్లాడుతు ప్రభుత్వం తో కలిసి ఎమ్మెల్యే సంజయ్ పై అక్కసుతో బ్యానర్ చింపిన దుండగులను గుర్తించి కఠినంగా చర్యలు తీసుకోవాలని రాయికల్ మండల చరిత్రలో ఇలాంటి చర్యలు ఎప్పుడు జరగలేవని రాజకీయాలకు అతీతంగా సామరస్యంగా ఉంటామని, కానీ ఇలాంటి చర్యలు పునావృతం అయితే మేము కూడ ప్రతికార చర్యకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం మోర హన్మండ్లు మాట్లాడుతు అభిమాన నాయకుల ఫొటోలతో ప్లెక్సీలను ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉంది. అది కొనసాగుతూనే ఉంది. మొన్న శనివారం రాత్రి 11 గంటల తర్వాత ఎవ్వరో దుండగులు అరాచక వాదులు కావాలని ప్లెక్సీ లను చింపి వేసినట్లు తెలిస్తోంది. ఎందుకంటే అట్టి ప్లెక్సీ బ్యానర్ లు ఫ్రేమ్ లతో ఉంటాయి కావున వాటిని కావాలని మాయం చేసినట్లు ఖచ్చితంగా చెప్పవచ్చు. రాయికల్ లో గొప్ప విషయం ఏమంటే ఈ ప్రాతంలో ఏ రాజకీయ పార్టీ అయినా కలసి మెలసి ఉండే పరిస్థితి ఉంది. అందుకు బిన్నంగా చింపడం అందరూ ఖండించవలసిన విషయం. ఈ సంబధర్బంగా అరాచక వాదులను గుర్తించి ఇటువంటివి



పునావృతం కాకూడదని ఎవ్వరైతే ప్లెక్సీ లను తొలగించారో వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రశాంతంగా ఉన్న రాయికల్ మండలం ఇలాంటి ఘటనలు ఎప్పుడు జరగలేవు అని ఎంతో ఆనందంగ ఆహ్లోదంగా ప్రేమ పూర్వకంగా ఉండే పరిస్థితులు కొనసాగాలంటే ఇలాంటివి పునావృతం కాకుండ అందరూ జాగ్రత్త పడాలని తెలిజేస్తూ పోలీసులు చర్యలు తిసుకుంటే ఇలాంటి ఘటనలు జరగవు అని అన్నారు. అనంతరం కోల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనేక అభివృద్ధి పనులను ప్రభుత్వం కలిసి చేస్తుంటే ఓర్వలేక ప్లెక్సీ ని చించడం సరికాదని రాజకీయ సోదరభావంతో ఉండే అన్ని రాజకీయ పార్టీల నాయకులూ ఉంటారని ఎమ్మెల్యే ప్లెక్సీ లను చింపితే రాజకీయంగా ఎదుగలేరని ప్రజలకు, మంచి చేస్తే నే నాయకులుగా గుర్తింపు వస్తుందని దుండగులపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ బాబు, గన్నే రాజారెడ్డి, రవిందర్ రెడ్డి, నర్సయ్య ,జక్కుల చంద్రశేఖర్, బెజ్జంకి మోహన్, శ్రీనివాస్ గౌడ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 21జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ అల్లీపూర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ అత్తినేని శంకర్ సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం అమ్మకాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు కొండపలుకుల రత్నాకర్ రావు, ఎంబారి వెంకటరెడ్డి, ఓరుగంటి రాజలింగం, బొజ్జ దేవేందర్ రావు, తిరుమల శంకర్, పుప్పాల రాజరెడ్డి మరియు అల్లీపూర్ పాక్స్ చైర్మన్ రాజలింగం, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, పాక్స్ సీఈఓ ఉపేందర్ రావు,ఎఫ్ పి.ఓ.కో ఆర్డినేటర్ అత్తినేని అనిల్, సీఈఓ కొల్లూరి రాకేష్, రాజేష్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 27న ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

నేరేడుగొమ్ము ఏప్రిల్ 21 వార్త మిర్రర్ నేరేడుగొమ్ము మండల కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం (2025 -26) కు గాను జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి10వ తరగతి వరకు ప్రవేశాలకు ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు టీజీఎంఎస్ నేరేడు గోమ్ము ప్రిన్సిపల్ కె.శిరీష సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రీన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. 27న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 6వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7వ, 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.సందేహాలకు ఈ నెంబర్ లను 8187879495,9704216525 ను సంప్రదించాలన్నారు.




## జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో కుమ్మరి పల్లె విద్యార్థుల ప్రతిభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 21

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో సమగ్ర శిక్షా మరియు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో పాల్గొన్న రాయికల్ మండల%శీ% కుమ్మరి పల్లె పాఠశాల విద్యార్థులు షేక్ హమీద్ ద్వితీయ స్థానం, గుమ్మడి అక్షిత్ తృతీయ స్థానం సాధించి జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా మెడల్, జ్ఞాపిక మరియు సర్టిఫికెట్లను అందుకోవడం జరిగింది. వీరు ఈ నెల 19న మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రతిభ చూపి సోమవారం రోజు జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్ లు అభినందించారు.



## మామిడి చెట్లకు కనీ..వీనీ ఎరుగని వివాహం.

### సహపంక్తి భోజనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 21

మామిడి చెట్లకు అంగరంగ వైభవంగా వివాహం జరిపించిన సంఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన ఓగుల అనిల, అజయ్ దంపతులు 8 ఎకరాల్లో మామిడి తోట వేశారు. నాటిన నాలుగేళ్ల తర్వాత తొలిసారి మామిడితోట కాపుకొచ్చింది. దీంతో మామిడి చెట్లకు వివాహం జరిపించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థులను, బంధువులను తోటకు ఆహ్వానించి ఘనంగా ఆ తంతు నిర్వహించారు. అయితే ఇదేదో తూతూ మంత్రంగా చేశారనుకుంటే పొరపాటే. పెళ్లికొచ్చిన వారందరికీ సహపంక్తి భోజనాలు కూడా ఏర్పాటు చేశారు. బీర్?పూర్ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అర్చకుడు వొద్దివర్తి మధు కుమారాచార్యులు వేద మంత్రాలతో సంప్రదాయంగా మామిడి చెట్లకు వివాహం జరిపించారు. మొదటిసారి కాపుకొచ్చిన మామిడి చెట్లకు ఇలా వివాహం జరిపిస్తే మంచి దిగుబడి వస్తుందని నమ్ముతారు. అంతేకాదు తోట ఎప్పుడు పచ్చగా ఉంటుందని విశ్వసిస్తారు. చాలా ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఇలా మామిడి చెట్లకు పెళ్లి జరపడం ఆనావయితీగా వస్తోందని స్థానికులు చెబుతున్నారు.





## బండి మల్లయ్య ను పరామర్శించి

## ఆర్థిక సహాయం అందించిన - క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి పార్లమెంట్, ఆలేరు నియోజకవర్గం, రాజాపేట మండలం లోని రేణుకుంట గ్రామంలో మొన్న కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటంతో రైతు బండి మల్లయ్య కు చెందిన 60 మేకలు గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం తెలుకుని రైతు మల్లయ్య నీవాసానికి వెళ్లి ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేసిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ , గ్రామ సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సింహా రెడ్డి గారు, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాజాపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్, భువనగిరి యాదగిరిగుట్ట జడ్పీటీసీలు - సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూరి అనురాధ బీరయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, జిల్లా కురుమ సంగం అధ్యక్షులు గవ్వల నర్సింహులు, జ్వాల మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గొర్రె కాపర్ల సంగం డైరెక్టర్ జెల్లీ నర్సింహులు, మాసైపేట పేట మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, మంగ వెంకటేష్ కురుమ, రేగు సిద్దులు, బర్ల నాగరాజు, మరియు పాల్గొన్నారు

# మానవాళికి సోసలిజమే ప్రత్యామ్నాయం

### ప్రజల ఏజెండా లేని ప్రభుత్వాలు

### మేడే ను ఘనంగా నిర్వహించాలి

### నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ, ఏప్రిల్ 21:-( వార్త మిర్రర్)

మానవాళికి సోసలిజమే ప్రత్యామ్నాయ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కందుకూరి కన్వెన్షన్ లో సీపీఎం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలో ఎర్రజెండా కు ఆదరణ పెరుగుతుందని చెప్పారు. పాలకులు, రాజ్యాలు అవలంబిస్తూన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రజెండా కు ఆదరిస్తూన్నారన్నారు. భవిష్యత్తు ఎర్రజెండాదే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏజెండా లేకుండా ప్రభుత్వాలు పాలన సాగుస్తున్నారని ఆరోపించారు. సొంత ఏజండాతో ప్రభుత్వాలు నడుపుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వాలు మత రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొట్టుతున్నారన్నారు. ముస్లింల ఆస్తులను కాజేసేందుకు వక్ఫ్ బోర్డులో సవరణ చట్టం చేసారని ఆరోపించారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్టాలలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు తెలంగాణ బీజేపీ నాయకులు అధికారం కోసం కలలు కంటూ న్నారన్నారు.కేవలం రెచ్చిగొట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. కానీ ఆ పార్టీ ఏనాడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఐన




బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయటం లేదన్నారు. ఎర్రజెండా ఒక్కటే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్తు లో బలమైన ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మే డే ను వాడ వాడన, గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని కోరారు. మేడే రోజున మిర్యాలగూడలో జరిగే మహా ప్రదర్శనకు కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయలను కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, మిర్యాలగూడ మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, జిల్లా నాయకులు రేమిడల పరుశు రాములు,,రాగిరెడ్డి మంగా రెడ్డి, చౌగాని సీతారాములు, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వందలాది ఎకరాల మొక్కజొన్న, వరి పైరు నేలమట్టం
- రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్
- ఊర్కొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్

కల్వకుర్తి ఏప్రిల్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- వడ గండ్ల వర్షంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, పాండిచ్చేరి ఇన్చార్జి పాపయ్య గౌడ్ ఊర్కొండ మండలం లో వివిధ గ్రామాలను పర్యటించి రైతుల పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను రైతు పొలాలలో సోమవారం ఆయన మండల వ్యవసాయ అదికారి, బిజేపి నాయకు లతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్న పంటలు చేతికందె సమయంలో ప్రకృతి వైపరిత్యంతో అపార నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయక రైతులు తీవ్రంగా నష్టపోయారని,కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పడం జరిగింది. కానీ దాదాపు 18 నెలలు గడుస్తూ ఉన్న ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయలేకపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ఈ పథకాన్ని అమలు చేసి ఉంటే ఇంత మేరకు నష్టం జరిగి ఉండేదే కాదని,



అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకు ఇంత నష్టం వాటిల్లేదు కాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన పోరాటం చేస్తాం అని అన్నారు. స్థానిక మంత్రులు, వ్యవసాయ శాఖ మంత్రి, రైస్ మిల్లర్లతో కలిసి మిల్లర్లు ఎంతకు కొనుగోలు చేయాలో వాలే నిర్ణయిస్తున్నారని ఇలాంటి దౌర్భాగ్యస్థితి రైతులకు దాపరించిందని అన్నారు. రైతులకు ఎంత మేరకు నష్టం జరిగిందో పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని స్థానిక కలెక్టర్ ని కోరారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్, వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు శ్యాంసుందర్ రెడ్డి,మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, లక్ష్మణ్ రెడ్డి, ఆనంద్ గౌడ్, పరిశరములు, మహేశ్,తిరుపతి రెడ్డి,వెంకటేష్, బ్రహ్మ చారి, కిసాన్ మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం.. రైతు భూములకు పూర్తి భరోసా

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 21

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం మెట్పల్లి మండలంలోని విదిత్ రెడ్డి గార్డెన్ లో మరియు గొల్లపల్లి మండలం లోని. రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శాసనసభ్యుల తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం, భూభారతి భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని, 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత




న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.రైతులకు మేలు జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ శ్రీనివాస్, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి డి.శ్రీనివాస్, జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్, మెట్పల్లి తహసీల్దార్, ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీమతి నేలంటి నాగమణి,

## స్కూల్ అసిస్టెంట్ - ఉద్యోగ విరమణ కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 21 మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల - బంగారిగడ్డ, చౌటుప్పల్ మండలం నుండి నేడు ఉద్యోగ విరమణ సన్మానం ను వారి సహో ఉపాధ్యాయుల నుండి ఘనంగా పొందడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి మారయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీమతి శ్రీదేవి, భద్రమ్మ, రమాదేవి, జానకి, వసంత, రమణి, పార్వతమ్మ,వేణు, రామ్మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివ కుమార్,మండల విద్యాధికారి గురువారావు, తదితరులు పాల్గొన్నారు



## వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ ని ఘనంగా సన్మానించిన..

### బుడగ జంగాల అధ్యక్షుడు పస్తం గంగ రాములు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 21చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి రత్న నగర్ బేడ బుడగ జంగాల కాలనీలో కొత్తగా ఎన్నికైనటువంటి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ నీ మాజీ వార్డు సభ్యులు, శ్రీ సీతారామ దేవస్థానం మాజీ ధర్మకర్త బి బి జె మునుగోడు అధ్యక్షుడు పస్తం గంగా రాములు, మునుగోడు ప్రధాన కార్యదర్శి మాదని గోపాలు, మండల అధ్యక్షుడు తూర్పాటి శంకరయ్య, శ్రీ సీతారామ దేవస్థాన ధర్మకర్త తూర్పాటి నరసింహ కొత్తగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీని బేడ బుడగ జంగాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ ఎస్సీ రిజర్వేషన్ ను అమలపరిచిన వ్యక్తి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బేడ బుడగ జంగాల ఉప కులాల తరఫున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పస్తం యాదయ్య, పస్తం కృష్ణ, మాదని ఎల్లప్ప, పస్తం రాంబాబు, తూర్పాటి దశరథ, తూర్పాటి పెంటయ్య, తూర్పాటి నరసింహ, పస్తం శ్రీను, తూర్పాటి నరసింహ, పస్తం కుమార్, తూర్పాటి గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చెన్నూరు నరసింగరావు ఉద్యోగ విరమణ అభినందన సభ

## ప్రాచీన శివాలయ చిత్రమాలికను అందించిన- పాలకూర సతీష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ (కే ఆర్ సి) ఫంక్షన్ హాల్ లో చెన్నూరు నరసింగరావు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం ప్రాచీన శివాలయ కమిటీ అధ్యక్షులు పాలకుల సతీష్ గౌడ్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. చెన్నూరి నర్సింగరావు కి ప్రాచీన శివాలయ చిత్రపాలికను అందజేశారు ఈ సందర్భంగా పాలకూర సతీష్ గౌడ్ మాట్లాడుతూ చెన్నూరు నరసింగరావు నారాయణపురం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా గ్రామానికి వచ్చి పాఠశాలలో విద్యార్థి విద్యార్థుల సంఖ్యను పెంచి, పాఠశాల మౌలిక వసతులు కల్పించి, పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. వారితో ఎస్ఎంసి మెంబర్ గా నాకు మూడు సంవత్సరాలు వారితో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ 33/11కేవీ ఉపస్టేషన్ మరియు దాని పరిధిలోని గ్రామాలు (కిష్టంపేట్, సింగారావుపేట, శ్రీరామనగర్) లో నేడు ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఇది 33కేవీ అల్లిపూర్ లైన్ సంరక్షణ మరియు పి.ఎం.ఐ పనుల కారణంగా జరుగు తుంది. ఈ అసౌకర్యానికి కారకులమైనాము మీ సహకారానికి కృతజ్ఞతలు అని రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటన లో తెలియజేశారు.



## అంకురి యాదగిరి

## మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ ఏప్రిల్ 21 వార్త మిర్రర్

దేవరకొండ పట్టణంలోని షాలిబండ 03వ వార్డుకి చెందిన మున్సిపల్ సిబ్బంది అంకురి యాదగిరి మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో అంకురి యాదగిరి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పీఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ,మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం సందర్శించిన జువ్వాడి నరసింగరావు.

కోరుట్ల (వార్త మిర్రర్ )ఏప్రిల్ 21.

సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయమును కాంగ్రెస్ రాష్ట్ర నేత జువ్వాడ నరసింహారావు సందర్శించి ఉచిత కోచింగ్ సెంటర్ తో పాటు ఉచిత సౌకర్యాలు కల్పిస్తూ డీఎస్సీ పోటీ పరీక్షలు కోసం చదువుకుంటున్న విద్యార్థి విద్యార్థులను పలకరిస్తూ మంచి మార్కులు సంపాదించి ఉద్యోగాలు తెచ్చుకోవాలని కోరారు.గ్రంథాలయం కమిటీ సభ్యులను అభినందిస్తూ పుస్తకాల కోసం ఇతర సౌకర్యాల కోసం తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణ కౌన్సిలర్ అన్నం అనిల్ నాగభూషణం పుప్పాల ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి జెట్టి లింగం,తిరుమల గంగాధర్, ముల్క ప్రసాద్ ,పేట భాస్కర్ ఎలిశెట్టి గంగారెడ్డి వృద్ధుల సంక్షేమ సంఘం ప్రభాకర్ స్మారక గ్రంథాలయం నేతలు చెన్న విశ్వనాథం,రాచకొండ పెద్దదేవయ్య,రాస భూమయ్య,సుతారి రాములు,ఎండి మౌలానా, ఎన్నం రాధతదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసమే

**భూభారతి చట్టంలో వ్యవసాయ భూముల సమస్యలకు శాశ్వతంగా పరిష్కరం**

**జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామాలలో పర్యాటన**

**చందంపేట భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్**



చందంపేట ఏప్రిల్ 21 వార్త మిర్రర్ :భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే బాలునాయక్ ఎమ్మెల్సీ లు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూభూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు.జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు.ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన,రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని, వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు.పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలుగ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని, దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూ భారతి లో ఉన్నాయని కలెక్టర్ వేల్లడించారు.చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ రమణా రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పీఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,డాక్టర్ వేణుధర్ రెడ్డి, జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు,మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్,ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# నిడమనూరులో శివాలయంలో దళితుల ఆలయ ప్రవేశం



నిడమానూరు ఏప్రిల్ 21 వార్త మిర్రర్ :నిడమనూరు మండల కేంద్రంలోని శివాలయంలోకి కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాలతో కలుపుకొని దళితులు ఆలయ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ శివాలయంలోని పూజారి దళితుల పట్ల ఆలయం చిన్నచూపు చూస్తున్నారని, దళితులను అంటరాని వారిగా చూస్తూ దూరంగా ఉండాలని ముట్టుకోవడానికి నిరాకరిస్తూ కొబ్బరికాయల సైతం బయటకొట్టుకోవాలని అంటున్నారని పేర్కొన్నారు. ఇక్కడ దళితులు గర్భగుడిలోకి ప్రవేశించే అవకాశం లేదని, పూజలు అర్చనలు చేసేటప్పుడు గోత్రం చెప్పగానే దూరం పెడుతున్నారనీ, శటగోపం పెట్టట్లేదని, దళితుల పెళ్లిలకు, దళితవాడలో వినాయక విగ్రహాల పూజలకు రావడానికి నిరాకరిస్తున్నారని వారు తెలిపారు. 78 ఏళ్ల స్వతంత్ర దేశంలో ఇంకా మనువాద భావజాలాలు పోవడం లేదని, ఇంకా వివక్ష రూపాలు దళితులను పట్టిపీడిస్తున్నాయని వారన్నారు. మనువాదం మీద,నాటి బ్రాహ్మణిజం మీద అంబేద్కర్ కులవ్యక్షకు అంటరానితరానికి వ్యతిరేకంగా మహత్తరమైన పోరాటాలు నడిపారని వారు తెలిపారు. సమాజంలో అంటరానితనం పోయి సమానత్వం రావాలని అంబేద్కర్ పోరాడారని ఇలాంటి సమాజం కోసం దళితుల్లో చైతన్యం రావాలని అందుకు రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. మాట్లాడుతూ దళితులను అవమానకరంగా చూసి దేవాలయాల్లోకి నిరాకరించినట్లయితే అటువంటి వారిపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వివక్ష ఏ రూపంలో ఉన్న ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని,చట్టాలు, యంత్రాంగం, అధికారులు దళితులకు అండగా నిలబడాలని వారు కోరారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితుల పట్ల వివక్ష రూపాల పైన ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తామని, పూలే, అంబేద్కర్ ఆశయ సాధనకు దళితుల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. కేవిపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీనులి మాట్లాడుతూ దళిత సంఘాల నాయకులతో కలిసి.. స్థానిక దళితులను మహిళలను తీసుకొని ఆలయ ప్రవేశం చేసి గర్భగుడిలో కొబ్బరికాయలు కొట్టి పూజారి చేత అర్చనలు చేయించారు. దళితుల పెళ్లిళ్లకు వినాయక మండపాల వద్ద పూజలకు రాకుండా నిరాకరించినట్లయితే సహించేది లేదని, ఆలయంలో వచ్చిన ప్రతి దళితులకు మనుషులంతా సమానమనే పద్ధతులు పూజలు అర్చనలు చేయాలని లేకుంటే అలా నిరాకరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి జైలుకు పంపాలని ఈ సందర్భంగా వారు అధికారులు కోరారు. భవిష్యత్తులో ఇటువంటి అంటరాని,వివక్ష దళితుల పట్ల చూపించినట్టయితే సాయం చేయలేదని స్థానిక పూజారితో వారు మాట్లాడారు. ఇకపై అన్ని శుభకార్యాలకు వెళ్తామని హామీ ఇవ్వడం తో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరుశరాములు, బొట్టు శివ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడి రెక్క మల్లయ్య, గాదె నరసింహ, బొల్లు రవి, కందుకూరి కోటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పుల్లయ్య, వింజమూరి ప్రభాకర్ ,బొజ్జ చిన్న మాదిగ, ఆది ముళ్ల ఎల్లయ్య, దంతాల నాగార్జున, వింజమూరు శివ, దోరేపల్లి మల్లయ్య, కోరే రమేష్, మలికంటి చంద్రశేఖర్, బొజ్జ బండి శ్రీను, పెరుమళ్ళమట్టయ్య,బొజ్జ యేసు, బొజ్జ శేఖర్, వింజమూరు పుల్లయ్య, పెరుమాళ్ళ మధు, బొజ్జ సత్తమ్మ, బొజ్జ రవి, బొజ్జ నాగయ్య, వింజమూరు నిర్మల తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీలకు సబ్ ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని సబ్ కలెక్టర్కు వినతి పత్రం

మిర్యాలగూడ ఏప్రిల్ 21:- (వార్త మిర్రర్) ఎస్సీ ఇండస్ట్రీస్ 2018-2022 సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరంలో కోరారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, దళితులపై దాడుల చేసే నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మిగులు భూములను దళితులకు పంపిణీ చేయాలని, చేరువులను కాపాడాలని, యాద్గార్ పల్లి చెరువు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమితి డివిజన్ కన్వీనర్ ఇందుగుల సైదులు, ఈ గిరిజన సంఘం నాయకులు డి.లింగానాయక్, సిపిఐ వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, డి.నెహ్రూ, వి. సుధాకర్ లు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా పోలోజు శ్రీనివాస్ చారి ఎన్నిక



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 21

లయన్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా చౌటుప్పల్ విద్యానగర్ కు చెందిన పోలోజు శ్రీనివాసాచారి ఎన్నికయ్యారు. నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల ఈ ఎన్నికను ప్రకటించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ లో 2015 లో శ్రీనివాస ఆచారి సభ్యుడిగా చేరారు. ఇప్పటివరకు లైన్స్ క్లబ్ కోశాధికారిగా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పదవులు నిర్వహించారు. లయన్స్ డిసి మెంబర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సాంస్కృతిక కార్యదర్శిగా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్, శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో "దేవి కేబుల్" నిర్వహిస్తూ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా తనను ఎన్నిక చేసినందుకు డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు, లయన్స్ సభ్యులందరికీ పోలోజు శ్రీనివాసాచారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య బీమాతో

## ప్రయోజనాలెన్నో.. చిన్న టిప్స్‌తో ప్రీమియం తగ్గింపు

ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను మనం తరచూ వింటూ ఉంటాం. అన్నింటి కన్నా గొప్పది ఆరోగ్యమేనని దీని అర్థం. ఇది అక్షరాలా నూటికి నూరుశాతం నిజం. నేటి కాలంలో చిన్న వయసులోనే రోగాలు దాడి చేస్తున్నాయి. మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, రాత్రి పూట పనులు, ఒత్తిడి, కాలుష్యం.. ఇలా చెప్పుకుంటూపోతే అనేక కారణాలు కనిపిస్తాయి. రోగాల బారిన పడి ఆస్పత్రిలో చేరితే చికిత్సకు రూ.లక్షల్లో బిల్లు అవుతుంది. దీంతో ఆరోగ్య బీమా పాలసీలకు ఆదరణ బాగా పెరిగింది. కానీ వీటి ప్రీమియాలు చ్ఛాలా ఎక్కువగా ఉంటున్నాయి.ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల విషయంలో బీమా ప్రీమియం ఎక్కువగా ఉంటుంది. అయితే ఓ చిన్న పద్ధతిని పాటించి బీమా ప్రీమియం మొత్తాన్ని తగ్గించుకోవచ్చు.